ఆంధ్రభూమి 24-9-2011

# డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీకి ప్రశంసల జల్లు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 23: గ్రామీణ ప్రాంతాల్లో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ చేస్తున్న కృషిని ది ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్, రెడ్ క్రెసెంట్ సొసైటీలు ప్రశంసించినట్టు సొసైటీ డైరెక్టర్ సతీష్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సతీష్ మాట్లాడుతూ జెనీవా నుండి సేవలందించే ఈ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా ఆకలి, పౌష్టికాహారం అనే అంశాలపై విస్తృతంగా పరిశోధనలు జరిపి డెక్కన్ డవలప్‌మెంట్ సొసైటీకి ఈ అరుదైన ప్రశంసలను అందించిందని అన్నారు. ప్రస్తుతం దేశంలోని అనేక ప్రాంతాల్లో విత్తనాల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందని, కాని డక్కన్ డెవల్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పలు గ్రామాలలోని మహిళలను చైతన్యవంతులుగా చేసి ఎవరి పంట వారే పండించుకునే విధంగా ఆయా ప్రాంతాల్లో ఆకలి బాధలను విముక్తులయ్యారని అన్నారు. దీనికి తోడు విత్తనాలను వారికి వారే తయారు చేసుకోవటం ద్వారా, కంపోస్టు ఎరువుల ద్వారానే పంటలు పండించడం ద్వారా పౌష్టికాహారాన్ని పండించగల్గుతున్నారని వీటన్నింటి దృష్ట్యా ఈ ప్రశంసా పత్రాన్ని పొందగలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరబాద్ తో పాటు వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయదారులైన మహిళలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ 24-9-11

# దక్కన్‌డెవలప్‌మెంట్ సొసైటీకి ప్రశంసలు

సోమాజిగూడ, టీ న్యూస్: దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ చేపట్టిన విత్తనాలు పరిరక్షణలో చేసిన కృషిని గుర్తించి ఇంటర్నేషనల్ రెడ్ క్రెసెంట్ సొసైటీ ప్రశంసలు అందించిందని దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ విపత్తులపై 2011లో నివేదికను అంతర్జాతీయ సంస్థలు విడుదల చేశాయని అన్నారు. ఈ సంస్థలు ప్రధానంగా ప్రపంచవ్యాప్త ఆకలి, పౌష్టికాహార సమస్యలపై దృష్టిపెట్టి




కార్యక్రమంలో మాట్లాడుతున్న సొసైటీ డైరెక్టర్ సతీష్

వాటికి కృషిచేస్తున్న సంస్థలను ప్రతిసంవత్సరం ప్రోత్సాహకాలు అందిస్తారని పేర్కొన్నారు. ఆహార స్వయంసమృద్ధి కార్యక్రమాలకు గుర్తింపుగా విత్తనాల పరిరక్షణ, భావవ్యక్తీకరణకోసం మెదక్‌జిల్లా మహిళలతో దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ కృషిచేసిందని, దానికి గుర్తింపుగా అంతర్జాతీయ సంస్థ ప్రశంసలు అందించిందని తెలిపారు. ''ఆకలిని జయించిన సమాజాలు'' అనే చిత్రాన్ని కూడా రూపొందించామని, ఈ చిత్రాన్ని కూడా వారు ప్రశంసించడం జరిగిందని అన్నారు. ఈ చిత్రం చదువురాని వెనుకబడిన తెలంగాణ మహిళల విజయగాథకు సంబంధించినదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ''ఆకలిని జయించిన సమాజాలు'' లఘుచిత్రాన్ని వారు ప్రదర్శించారు.

24-9-11

## 'ఆకలి జయించిన సమాజాలు'కు ప్రశంసలు

పంజగుట్ట, న్యూస్‌లైన్: డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ కమ్యూనిటీ మీడియా రూపొందిచిన 'ఆకలి జయించిన సమాజాలు' అనే చిత్రానికి ది ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్, రెడ్ క్రాసెంట్ సొసైటీ ప్రసంశా పత్రం అందచేసినట్లు సొసైటీ డైరెక్టర్ పి.వి.సతీష్ తెలిపారు. శుక్రవారంసోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువురాని, గ్రామీణ మహిళలు, దళితులు కొన్ని దశాబ్దాలుగా కమ్యూనిటీ మీడియా ట్రస్ట్ చేసిన సేవలను ప్రసంశించినట్లు ఆయన తెలిపారు. డీడీఎస్ కమ్యూనిటీ మీడియా ట్రస్ట్ తాజాగా నిరుపేద తెలంగాణ గ్రామీణ ప్రాంతాలపై చిత్రానికి ప్రత్యేక ప్రసంసలు లభించాయన్నారు. 2011 సెప్టెంబర్ 22 ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక ఉత్సవంలో మేధావులు ఈ చిత్రాన్ని తిలకించి అభినందించినట్లు ఆయన తెలిపారు.

24-9-11

## అంతర్జాతీయ పోటీలకు డీడీఎస్ చిత్రం



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్ తదితరులు

సోమాజిగూడ: డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలు రూపొందించిన 'ఆకలిని జయించిన సమాజాలు' అనే చిత్రం ప్రపంచ వ్యాప్త పోటీలో ఎంపికైందని సొసైటీ డైరెక్టర్ పి.వి.సతీష్ తెలిపారు. '2011 కమ్యూనికేషన్ ఫర్ సోషల్ చేంజ్ అవార్డు'కోసం ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ యూనివర్శిటీ ఎంట్రీలు ఆహ్వానించిందని శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలిపారు. ఇందులో 22 దేశాలకు చెందిన 60 సంస్థలు పాల్గొన్నట్లు వివరించారు. విత్తనాలు, ఎరువుల కోసం ఇతరులపై ఆధారపడకుండా తామే సిద్ధం చేసుకుంటున్నట్లు ఈ చిత్రాన్ని నిర్మించిన బెగారి లక్ష్మమ్మ, తమ్మలి మంజుల తెలిపారు.

ప్రజాశక్తి 24-09-11

## డిడిఎస్ దళిత మహిళల చిత్రానికి

# అంతర్జాతీయ గుర్తింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆహార స్వయం సమృద్ధి కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ దళిత మహిళలు నిర్మించిన 'క్వాంకర్స్ హంగర్స్' (ఆకలిని జయించిన మహిళలు) అనే చిత్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని ఆ సంస్థ డైరెక్టర్ పివి సతీష్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెనీవా నుంచి సేవలందిచే ది ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్, రెడ్ క్రిసెంట్ సొసైటీ 2011 ప్రపంచ విపత్తులపై విడుదల చేసిన 'విత్తనాల పరిరక్షణ' 'భావ వ్యక్తీకరణ' అనే నివేదికలో డెక్కన్ సొసైటీ కమ్యూనిటీలు చేసిన కృషిని ఈ నివేదికలో ప్రశంసించిదని తెలిపారు. నిరక్షరాస్యులైన దళిత మహిళల తెలంగాణ విజయ గాథలకు సంబంధించిన అంశంతో నిర్మించిన 'ఆకలిని జయించిన మహిళలు' చిత్రం గ్రామీణ మహిళల అభివృద్ధికి నిదర్శనమన్నారు.

ఒకప్పుడు మెదక్ జిల్లాలో వేలాది మంది మహిళలు కడుపు నిండా అన్నం తినడమంటే వారికి ఒక కల లాంటిదని, కాని వారు ఇప్పుడు స్వశక్తితో పైకెదిగి ఇతరులకు ఆహారమందించే స్థితిలో ఉన్నారని అన్నారు. మెదక్ జిల్లాలో డిడిఎస్ మహిళా సంఘాలు వేలాది ఎకరాల్లో బంజరు భూమిని సాగుచేస్తూ ఏడాదికి పది లక్షల కిలోల ఆహార ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. డిడిఎస్ కమ్యూనిటీ ట్రస్ట్ సభ్యురాలు చిన్న నర్సమ్మ మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు సంవత్సరానికి వంద రోజుల పనిదినాలతో పాటు, ఉపాధి కల్పించిన ఏకైక సంస్థ డిడిఎస్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిడిఎస్ ట్రస్ట్ సభ్యులు పుణ్యమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

దూకుడు సినిమా ప్రదర్శనకు ఇబ్బందులు తప్పలేదు.

ఆంధ్ర ప్రభ - 24-9-11

### ఆకలిని జయించిన సమాజాలు...

# వ్యవసాయ చిత్రనిర్మాణం

**బంజారాహిల్స్, సెప్టెంబర్ 23(కెఎన్ఎన్):** గ్రామీణ ప్రాంతాల్లో డెక్కన్ డెవలప్ మెంట్ సొసైటీల ద్వారా ఆకలికి కేకలతో అలమటించిపోతున్న పేదప్రజానీకానికి ఆకలి తీరుస్తూ, ఇంకొ కరికి బోజనం పెట్టేలా తయారుచేసినట్టి ఈసొసైటీ ఆకలి జయించిన సమాజాలు అని, సన్నకారు రైతుల చిత్ర నిర్మాణ క్యాసెట్ ను ప్రెస్ క్లబ్ లో విడుదల చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ డైరక్టర్ పి.వి.సతీష్ మాట్లాడుతు, కొన్ని జిల్లాలలో పేదరైతులు పడుతున్నటువంటి కష్టాలను దృష్టిలో ఉంచుకొని వారందరిని, ఈసొసైటీ ద్వారా అభివృద్ధి చేస్తు, పంటలు పండిస్తు, విక్రయించటమే కాకుండా విత్తనాలను మరుసటి పంటకి కాపాడుకుంటు ఇతర రైతులకు కూడా అందించే విధంగా ఏర్పాటుచేశామని, మారు మూల ప్రాంతాల గ్రామీణ మహిళలను అన్ని రంగాలలో పాల్గొనే విధంగా చేస్తున్నా మని వారన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న నర్సమ్మ, లక్ష్మమ్మ, దండు స్వరూపమ్మ,సూరెమ్మ, పుణ్యమ్మ,మంజులా, తదితరులు పాల్గొన్నారు.